విధిగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి స్టాక్ రిజిస్టర్లు, పంపిణీ విధానాన్ని పరిశీలించాలన్నారు. రైతులతో సమావేశమై, సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయనే విధంగా వారిలో విశ్వాసం కల్పించాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి రైతులు వచ్చి ఇక్కడి విత్తనాలు కొనుగోలు చేయకుండా నివారించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. విత్తనాల లభ్యత సమాచారాన్ని రైతులకు ఎప్పటికప్పుడు తెలియ చేయాలన్నారు.

**కలెక్టర్ల చేతుల మీదుగా పతాకావిష్కరణ**

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ రెండున రాష్ట్ర సాధన కోసం అమరులైన వారికి నివాళులర్పించిన అనంతరం... కలెక్టర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని సీఎస్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులను, ఇతర ప్రముఖులను, జిల్లా అధికారులను ఆహ్వానించాలని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే కార్యక్రమానికి రావాలంటూ అమర వీరుల కుటుంబ సభ్యులకు, ఉద్యమ కారులకు జిల్లా కలెక్టర్ల ద్వారా ఆహ్వానం పంపుతున్నట్టు తెలిపారు.

# విత్తనాలు అందుబాటులో ఉంచాం

**● కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి**

**నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్**

వానాకాలానికి సంబంధించి రైతులకు కావాల్సిన విత్తనాలను రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందుబాటులో ఉంచిందని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర చైర్మెన్ అన్వేష్‌రెడ్డితో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. వానాకాలానికి నెల రోజుల ముందుగానే రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ప్రణాళికను సిద్ధం చేసినట్టు చెప్పారు. పచ్చి రొట్టె విత్తనాలు సైతం అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 55 లక్షల ఎకరాలకు సరిపడా కోటి 18 లక్షల పత్తి విత్తనాలను ఇప్పటికే ఆయా జిల్లాలకు పంపించినట్టు చెప్పారు. 10 లక్షలకు పైగా ప్యాకెట్లను రైతులు కొనుగోలు చేశారని వివరించారు.

### టీపీసీసీ లీగల్ సెల్

# కన్వీనర్‌గా ఇనాయతుల్లా

**నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్**



టీపీసీసీ లీగల్‌సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా హైకోర్టు న్యాయవాది ఇనాయతుల్లా ఎంపిక య్యారు. ఈమేరకు గురువారం రాష్ట్ర చైర్మెన్ అశోక్‌గౌడ్ నియామక పత్రాన్ని అందించారు. తనను లీగల్ సెల్ కన్వీనర్‌గా నియమించినందుకు కాంగ్రెస్ జాతీయ నాయకులకు, సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రులకు, లీగల్ రాష్ట్ర చైర్మెన్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తన శక్తిమేరకు పార్టీకి సేవలందిస్తానని పేర్కొన్నారు.

# బ్యాంకుల అభివృద్ధి కోసమే సంఘాలు

**● ఆర్ శ్రీరామ్ ● ఘనంగా ఎస్‌బీఐ స్టాఫ్ యూనియన్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు**

**నవతెలంగాణ - హైదరాబాద్**



స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్‌కు చెందిన లోకల్ హెడ్ ఆఫీస్ యూనిట్ గురువారం గోల్డెన్ జూబ్లీ వేడుకలను జరుపుకుంది. హైదరాబాద్‌లోని కోటిలో ఎల్‌హెచ్‌ఓ భవన ప్రాంగణంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎల్‌హెచ్‌ఓ ప్రధాన శాఖ, ఇతర కార్యాలయాల సంయుక్త యూనిట్ 1969లో ఏర్పాటయ్యింది.

# SKYLINE VENTURES INDIA LIMITED

CIN: L45200TG1988PLC009272

Regd. Off. Flat No. 102, HEMU, Vitalrao Nagar, Hitech City, Madhapur, Hyderabad, Telangana, 500081. Ph: +91 40-23352185.
Website: www.slvdigital.in, Email id: csskylineventures@gmail.com

**31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల సారాంశం**

(రూ.లక్షల్లో)

| వివరాలు | ముగిసిన త్రైమాసికం | | | ముగిసిన సంవత్సరం | |
|---|---|---|---|---|---|
| | 31.03.2024 | 31.12.2023 | 31.03.2023 | 31.03.2024 | 31.03.2023 |
| | ఆడిట్‌చేసినవి | ఆడిట్‌చేయనివి | ఆడిట్‌చేసినవి | ఆడిట్‌చేసినవి | ఆడిట్‌చేసినవి |
| 1 ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం | - | - | - | - | - |
| 2 కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల ఐటెంలకు ముందు) | (1.34) | (59.45) | (0.59) | (61.97) | (2.36) |
| 3 పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత) | (1.34) | (59.45) | (0.59) | (61.97) | (2.36) |
| 4 పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత) | (16.53) | (44.23) | (0.60) | (61.93) | (2.42) |
| 5 కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు (కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియుఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) | (16.53) | (44.23) | (0.60) | (61.93) | (2.42) |
| 6 చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ వాటాకు రూ. 10/- చొప్పున) | 396.67 | 396.67 | 396.67 | 396.67 | 396.67 |
| 7 ఇతర ఈక్విటీ (ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివ్యాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి) | - | - | - | | 64.53 |
| 8 వాటా ఒక్కింటికి రాబడి రూ. 10/- చొప్పున (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) | | | | | |
| బేసిక్ : (రూ.లో) | (0.42) | (1.12) | (0.02) | (1.56) | (0.06) |
| డైల్యూటెడ్: (రూ.లో) | (0.42) | (1.12) | (0.02) | (1.56) | (0.06) |

**గమనికలు:**

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం& సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్న సారాంశం ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 30 మే, 2024న నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. అవి సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్‌డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్చేంజీ అనగా బిఎస్ఇకి దాఖలుచేయబడినవి. 31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం& సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్చేంజిల వెబ్‌సైట్లు అనగా: www.bseindia.com నందు మరియు కంపెనీ వెబ్‌సైట్: www.slvdigital.in నందు అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఉత్తర్వుల మేరకు
**For Skyline Ventures India Limited**
సం/-
శ్రీ.నాగ విశ్వేశ్వరరావు ఎల్
పూర్తికాలపు డైరెక్టర్
DIN: 03623325

ప్రదేశం: హైదరాబాద్
తేది: 30-05-2024

# GOLDEN CARPETS LTD

**(CIN No. L17220TG1993PLC016672)**

**Regd. Off : # 8-2-596/5/B/1/A, Road No.10, Banjara Hills, Hyderabad - 500034, goldencarpetsltd@gmail.com**

**31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం& సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల నివేదిక**

(రూ. లక్షల్లో)

| వివరాలు | ముగిసిన 3 నెలలకు | ముగిసిన 3 నెలలకు | ముగిసిన 3 నెలలకు | ముగిసిన సంవత్సరం | ముగిసిన సంవత్సరం |
|---|---|---|---|---|---|
| | 31.03.2024 | 31.12.2023 | 31.03.2023 | 31.03.2024 | 31.03.2023 |
| | ఆడిట్‌చేసినవి | ఆడిట్‌చేయనివి | ఆడిట్‌చేసినవి | ఆడిట్‌చేసినవి | ఆడిట్‌చేసినవి |
| ఆపరేషన్‌ల నుండి మొత్తం ఆదాయం | 30.04 | 20.43 | 15.46 | 88.41 | 70.13 |
| కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల కు ముందు) | 7.34 | (3.86) | (10.05) | (6.90) | (20.16) |
| పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత) | 7.34 | (3.86) | (10.05) | (6.90) | (20.16) |
| పన్ను తర్వాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత) | 7.34 | (3.86) | (10.05) | (4.77) | (19.58) |
| కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత ) | 7.34 | (3.86) | (10.05) | (4.77) | (19.58) |
| ఈక్విటీ వాటా మూలధనం | 649.02 | 649.02 | 649.02 | 649.02 | 649.02 |
| గత సం॥లో ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూవేషన్ రిజర్వు మినహాయించి) | | | | | |
| వాటా ఒక్కింటికి రాబడులు (రూ. -/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) | | | | | |
| 1. బేసిక్ | 0.11 | (0.06) | (0.15) | (0.07) | (0.30) |
| 2. డైల్యూటెడ్ | 0.11 | (0.06) | (0.15) | (0.07) | (0.30) |

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్చేంజీలతో దాఖలుచేసిన త్రైమాసికం & సంవత్సరానికి ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం & అర్థ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్చేంజీల వెబ్‌సైట్: (https://www.bseindia.com/corporates/ann.aspx?scrip=531928) లో అందుబాటులో ఉంటాయి.

మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలు అనునవి ఐఎన్‌డి-ఏఎస్ రూల్స్/ఏఎస్ రూల్స్‌ను అనుసరించి లాభనష్టాల ఖాతాలో వర్తించునట్లుగా సర్దుబాటు చేయబడినది.

నాల్గవ త్రైమాసికపు కాలంలో గత త్రైమాసికాల్లో అందించిన డైరెక్టర్ల రెమ్యూనరేషన్‌ను కంపెనీ ర్రిటెన్ బ్యాక్ చేసింది. పై పేర్కొన్న సర్దుబాటు కారణంగా, నాల్గవ త్రైమాసికం పాటిజివ్ ఫలితాన్ని చూపిస్తుంది.

**for Golden Carpets Ltd.**
సం/-
శ్రీ క్రిష్ణ నాయక్
మేనేజింగ్ డైరెక్టర్

తేది: 30 మే, 2024
ప్రదేశం: హైదరాబాద్